నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | జనవరి 22, 2024 | www.navatelangana.com

పేదలను అదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదలను అదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏఆర్సి ఫంక్షన్ హాల్‌లో అసెంబ్లీ నియోజకవర్గ కల్యాణ లక్ష్మి, శాధిముభారక్ చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు.. ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం త్వరలో అందిస్తామని తెలిపారు. గతంలో అప్లికేషన్స్ పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన నెల రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ పథకం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బి. చెన్నయ్య, ఎంపిపి నందిని రవితేజ, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, తాసిల్దార్ హరిబాబు కౌన్సిలర్లు సర్పంచ్లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సాలార్‌జంగ్ 195వ జయంతి

- పాల్గొన్న ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-నల్గొండటౌన్

ముస్లిం మైనారిటీ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో బహదూర్ ఖాన్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సాలార్ జంగ్ మీర్ తురబ్ అలీఖాన్ 195 వ జయంతి వేడుకల్లో ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బ గొని రమేష్ గౌడ్ పాల్గొని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాం హయాంలో హైదరాబాద్ ప్రధానమంత్రిగా పని చేసి అనేక సంస్కరణాలతో రెవిన్యూ శాఖకి ఒక రూపం తెచ్చాడన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు మాతంగి సత్యనారాయణ, అమీర్, బషీరొద్దీన్, మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ మెంబెర్స్ నజీర్, అజాం, రియాజ్, మహమ్మద్ పాల్గొన్నారు.

మందకొడిగా యాసంగి సాగు

ఈ సీజన్‌లో 5.81 లక్షల ఎకరాల్లో సాగు అంచనా..
ఇప్పటివరకు అయ్యింది 3 లక్షలే..
అధికారుల అంచనాలు తారుమారు
నీటి నిలువలు లేకపోవడమే కారణమా...!



నవతెలంగాణ-నల్లగొండటౌన్

యాసంగి సాగు మంద కోడిగా సాగుతున్నది. గడిచిన తొమ్మిదేండ్లుగా రెండు సీజన్‌లలో పచ్చని పంటలు పండగా ఈ సారి వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ శాఖ అంచనాలు మారుతున్నాయి. యాసంగి సీజన్‌లో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5.81లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. రైతులు ఇప్పటి వరకు 2.99 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. ఈ నెల చివరి నాటికి యాసంగి సీజన్ ముగియనున్న నేపథ్యంలో మరో 50 నుంచి 70 వేల ఎకరాలకు మించి సాగు అయ్యే అవకాశం ఉంది.

నీటి నిల్వలు లేకపోవడంతోనే...

యాసంగి సీజన్‌లో సాగు అంచనాలు తగ్గడానికి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేక పోవడమే కారణం. వర్షాభావ పరిస్థితులతో చెరువులు కూడా నిండలేదు. దాంతో భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతున్నాయి. నాగార్జున సాగర్‌తోపాటు ఆ ప్రాజెక్టులో అంతర్భాగమైన ఏఎంఆర్పీ కింద ఎక్కువగా వరి సాగు చేస్తారు. సాగర్ ఎడమకాల్వ కింద 1.80 లక్షల ఎకరాల ఆయకట్టు ఉండగా ఈ సారి బోరు బావులను నమ్ముకొని 40వేల ఎకరాలకు మించి రైతులు సాగు చేయని పరిస్థితి ఏర్పడిందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్టుల్లో కూడా నీటి నిల్వలు లేవని, నీటిని విడుదల చేయలేమని అధికారులు ఇప్పటికే ప్రకటించడంతో అక్కడా సగం మేర మాత్రమే సాగు అవుతున్నాయి. ఏఎంఆర్పీ ప్రాజెక్టు పరిధిలో ఎక్కువగా బోర్లు ఉండటం వల్ల సాగు చేస్తున్నప్పటికీ చివరి పొలాల వరకు నీళ్లు పారుతాయా లేదోనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక మూసీ కింద మాత్రం 30వేల ఎకరాల్లో వరి సాగు అవుతున్నది.

2.79 లక్షల ఎకరాల్లో వరి సాగు...

సాధారణంగా యాసంగి సీజన్ నవంబర్-15 నుంచి ప్రారంభం అయినప్పటికీ మార్చి లేదా ఏప్రిల్ నాటికి పంట చేతికి వస్తుంది. ఈ సారి మరో పది రోజులైతే జనవరి నెల పూర్తి అవుతున్నా జిల్లా వ్యాప్తంగా 5.81 లక్షల ఎకరాలకు 2.99 లక్షల ఎకరాలు మాత్రమే సాగు అయ్యింది. సాగు ప్రణాళిక ప్రకారం 5.55 లక్షల ఎకరాల్లో వరి, 20వేల ఎకరాల్లో వేరుశనగ, ఆరు వేల ఎకరాల్లో జొన్న, మొక్క జొన్న, ఆముదం, మినుము, బొబ్బర, పెసర పంటలు సాగు చేస్తారని అంచనా వేశారు. ఇప్పటి వరకు 2.79లక్షల ఎకరాల్లో వరి, 16వేల ఎకరాల్లో వేరుశనగ, నాలుగు వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. ఈ నెల చివరి నాటికి 60శాతం మాత్రమే సాగయ్యే అవకాశం ఉన్నది.

వర్షపాతం లోటు..

నల్లగొండ జిల్లాలో 651.4 మిల్లీమీటర్ల వర్షం పడాల్సి ఉండగా 530.4 మిల్లీమీటర్లు పడింది. 18.6శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇక జిల్లాలో 32 మండలాలకు గానూ 28 మండలాల్లో సాధారణ వర్షపాతం పడగా 14 మండలాల్లో లోటు వర్షపాతం ఉన్నది. ప్రస్తు తం 32 మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతుండగా మరో రెండు నెలల్లో అడుగంటిపోయే పరిస్థితి కనిపిస్తున్నది.

ఈ నెల చివరి వరకు సాగయ్యే అవకాశం: శ్రవణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి

ఈ సారి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేనందున ఆ నీటిపై ఆధార పడ్డ రైతులు సాగు చేయడం లేదు. బోరు బావులపై ఆధార పడ్డ రైతులు మాత్రమే ఎక్కువగా సాగు చేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వరి వేస్తున్నారు. ఇప్పటి వరకు మూడు లక్షల ఎకరాల్లో పంటల సాగు కాగా ఈ నెల చివరి నాటికి పెరిగే అవకాశం ఉన్నది.

ఎంపీఎల్ కంపెనీని మూసివేయాలని వినతి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామములోని ఎంపీఎల్ కంపెనీని పూర్తిగా మూసేయలని వెలిమినేడు సీపీఐ(ఎం) గ్రామనాయకులు దేశ బోయిన నర్సింహ, నాతి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించారు. కాలుష్యపు కంపెనీకి అనుమతులు రాకుండా చూడాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి విష పూరిత కంపెనీలకు మద్ధతు ఇవ్వనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలు, సాయి, పవన్, ఆది పాల్గొన్నారు.

మనుషులను కలిపేది సాహిత్యమే

- తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి



నవతెలంగాణ-నల్లగొండటౌన్

పుడమి సాహితి వేదిక సంస్థ రచన, సాహిత్య రంగానికి చేస్తున్నసేవలు ప్రశంసనీయమని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమి చైర్ పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి అన్నారు. తెలంగాణ సాహితి వేదిక ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో కవులు, కళాకారులు, సామాజిక సేవకులకు పుడమి రత్న విశిష్ట సేవ పురస్కారాలు అందజేసి మాట్లాడారు. సాహిత్యానికి కులమత బేధాలు లేవని రాష్ట్రాలు వీడిన మనుషులను కలిపేది సాహిత్యమే అన్నారు. భారతదేశంలో రెండవ భాషగా గుర్తింపు పొందింది తెలుగు భాష అని ఆమె తెలిపారు. ఓటుకు నోటు కాదు ఓటుకు అభివృద్ధి అనే నినాదంతో కొల్లాపూర్ నియోజక వర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన కర్నె శిరీష (బర్రె లెక్క)ను సందర్భంగా అభినందించారు. సాహితి వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్రెడ్డి మాట్లాడుతూ పుడమి సాహితి వేదిక ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల కాలంలో ఇప్పటివరకు ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, రాష్ట్రాల నుండి పుడమి సాహితి వేదిక ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2వేల మంది కవులు, కళాకారులు, రచయితలు, సామాజిక సేవల ను గుర్తించి వారికి వివిధ రకాల పురస్కారాలు అందించామని తెలిపారు. అనంతరం పుడమి రత్న విశిష్ట సేవ పురస్కారాల అవార్డు గ్రహీతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుత్తా మోహన్ రెడ్డి, రాజకీయ నాయకురాలు కర్నె శిరీష (బర్రెలెక్క) వైద్యరత్న అవార్డు గ్రహీత జన యేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎండి మునీర్ అహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత జగన్మోహన్ రెడ్డి, ఆత్మీయ భారతి సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు వాకిటి రాంరెడ్డి, యువ కవి రచయిత ఎజ్జు మల్లయ్య మానవ హక్కుల ప్రజా పరిరక్షణ సమితి చైర్మన్ చలమల హైమావతి, తెలంగాణ పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, జనయే త్రి ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కంబాల శివ లీల, మాజీ ఐఎఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ పాల్గొన్నారు.



ప్రజాగొంతుక నవతెలంగాణ దినపత్రిక

- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజా గొంతుక నవతెలంగాణ దినపత్రికని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటుశ్రీ హనుమాన్ ట్రేడర్స్ వద్ద నవ తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది నవతెలంగాణ దినపత్రిక అని వారన్నారు. ప్రజా పోరాటంలో ముందుండి ప్రశ్నించే ప్రజా గొంతుక నవతెలంగాణ పత్రిక ని వారన్నారు. ప్రజా సమస్యలపై ముందుండి పోరాటం చేసే ఏకైక దినపత్రిక, ప్రతినిత్యం ప్రజా సమస్యకై పోరాడుండే దినపత్రిక వారన్నారు. అనంతరం నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కురుమేడు గ్రామ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గౌను గీత జంగయ్య గౌడ్, కురుమేటి బజారు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కురుమేటి అభిలాష్, ఉపాధ్యక్షుడు గజ్జ అనిల్ గౌడ్, కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం, సోషల్ మీడియా చింతపల్లి మండలం ఎండి ఖలీల్, గౌస్ బాష, దండేటి కర్ నరేష్, నాగిల్ల రమేష్, గౌడ సంఘం జిల్లా నాయకులు అనంతుల జంగయ్య గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్,కురుమేటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఉపాధ్యాయుడికి విద్యారత్న అవార్డు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గత మూడు దశాబ్దాలుగా విద్యారంగంలో విశేష కృషి చేస్తున్నందుకు గాను చిట్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కాసుల ఆంజనేయులు పుడమి సాహితీ వేదిక నుండి విద్యారత్న అవార్డును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ అధ్యక్షురాలు నందమూరి లక్ష్మీపార్వతి చేతులమీదుగా ఆదివారం నల్గొండ పట్టణంలో జరిగిన సంస్థ ఐదవ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. సంస్థ జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డికి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల సమస్యలపై భవిష్యత్‌లో బలమైన పోరాటాలు

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహించాలని టిఎస్ యూటీఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు కోరారు. ఆదివారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడుగా పాల్వాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మలిగిరెడ్డి ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోడిదల వెంకటేశ్వర్లు కైరం కొండ ప్రశాంతి కోశాధికారిగా చింతోజు శ్రీనివాస చారి ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా జంగం సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి గోపబోయిన నాగమణి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాస్ చారి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, అడవత్ చిన్న వెంకన్న, పండిత్ రెడ్డి, మంగ్లా నాయక్, హరిణి, విజయ్ కుమార్, శ్రీనివాస్ రావు, సత్యపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల మనోభావాలను కాపాడుతాం

- మునిసిపల్ (ఇంచార్జి) చైర్మన్ అబ్బగోని రమేష్

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యుల మనోభావాలను, ఆత్మగౌరవాన్ని కాపాడుతుందని అందులో భాగంగానే మన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టణ వైశ్యుల కోరిక మేరకు వైశ్యుల కులదైవం వాసవీ మాత దేవాలయానికి ఎదురుగా ఏర్పాటు చేసిన నాన్ వెజ్ మార్కెట్ ను రద్దుచేసి దాని స్థానం లో పూల మార్కెట్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని నల్గొండ మునిసిపల్ ఛైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ అన్నారు. ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవాధీనం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్యా సంఘం సహకారంతో పలువురు ఆర్యవైశ్యులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు ఆవరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పట్టణ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు. మంత్రి వెంకటరెడ్డికి పాలాభిషేకం చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. సీనియర్ జర్నలిస్ట్ కోటగిరి దైవాధీనం మాట్లాడుతూ మార్కెట్ చుట్టూ వైశ్యుల గృహాలు, మార్కెట్ ఎదురుగా వైశ్యులు కులదైవం వాసవి మాత దేవాలయం ఉన్నప్పటికీ గత పాలకులు తమ ఆకాంక్షలకు విరుద్ధంగా మాంసం మార్కెట్‌ను ఏర్పాటు చేశారని ఆవేదన వ్యక్తం చేసారు. అంతేగాక మాంసం మార్కెట్ ను రద్దుచేసి ఆలయ పవిత్రతను కాపాడాలని తామందరం మూకుమ్మడిగా విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు . కానీ వెంకటరెడ్డి గారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీకి అనుగుణంగా తాము గుర్తు చేయనప్పటికి మంత్రి తన మదిలో పెట్టుకుని నేరుగా మార్కెట్ చేరుకుని మాంసం మార్కెట్‌ను మార్చి దాని స్థానంలో పూల మార్కెట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఆదేశించి వైశ్యుల హృదయాలను గెలుచుకున్నారని తెలిపారు. అందుకుగాను మంత్రి వెంకట్ రెడ్డి చిత్రానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞత తెలిపామని అన్నారు. మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్ రావు, టీటీడి అడ్వైసరీ బోర్డ్ మెంబెర్ తేలుకుంట్ల శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పారేపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రేపాల భద్రాద్రి, కోశాధికారి గోవిందు బాలరాజు,వామ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వందనపు వేణు, అర్థం శ్రీనివాస్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు యామ మురళి, పట్టణ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, జిల్లా రేషన్ డీలర్ ల సంఘం అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు, తదితరులు తమ ప్రసంగాలలో మంత్రి వెంకట్ రెడ్డి సహాయాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి అర్రురు సత్యనారాయణ, నాయకులు నల్గొండ అశోక్,నల్గొండ శ్రీనివాస్, వనమ మనోహర్, వనమ రమేష్, బోనగిరి ప్రభాకర్, అనిల్,ఇమ్మడి వెంకటేశ్వర్లు,నెలంటి కృష్ణయ్య, చంద్ర శేఖర్, చంద్రయ్య, సురేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ ను సన్మానించారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తాం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి మౌలిక వసత్వంలో కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక డిటిఎఫ్ జోనల్ శాఖ కార్యాలయంలో డైరీ క్యాలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిటిహెచ్ జిల్లా కార్యదర్శి ఎం. నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బి వెంకటేశం, నకిరేకల్ మండల శాఖ అధ్యక్షులు యాకూబ్ అలీ, ప్రధాన కార్యదర్శి భూపాల్ శాలిగౌరారం మండల శాఖ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి సైదులు, జోనల్ శాఖ సభ్యులు నరసింహ చారి, జనార్దన్ రెడ్డి, మహేశ్వర్, యాదగిరి, మల్లికార్జున్, అంజయ్య, సైదులు, జనార్దన్ రెడ్డి, విద్యాసాగర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి..

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య స్మారక క్రీడోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న షటిల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ధ్రువత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. యువత క్రీడల్లో రాణించాలని కోరారు. ఇండోర్ స్టేడియాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులతో ఆటలాడి వారిలో ఉత్తేజం నింపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, సిఐ రాజశేఖర్, ఎస్సై దశరథ, అడ్వకేట్లు నోముల గోవిందరాజులు, ఇను పాముల ఎంపిటిసి సుందర్, స్టేడియం అధ్యక్షులు రాచకొండ శ్రీధర్, వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల సైదులు, కౌన్సిలర్ గాజుల సుకన్య, ఇండోర్ స్టేడియం అధ్యక్షులు కొండ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



25న 'నా బూత్.. నా బాధ్యత'

- పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ దిశానిర్దేశం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 25న హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో మేరా బూత్, మేర జ్యామెదర్ (నా బూత్.. నా బాధ్యత) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృశ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 36 వేలు మంది బూతు బాధ్యులు మండలం నుంచి జిల్లా వరకు పార్టీ బాధ్యతతో పాటు ప్రజాసంఘాల బాధ్యులు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి బూతు నుండి ఒకరు తప్పనిసరిగా రావాలని చెప్పారు. హైదరాబాదులో జరిగే కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే నేతృత్వంలో రాష్ట్ర ఇన్చార్జి దీపా దాస్ తోపాటు ఏఐసీసీ బాధ్యులు రాష్ట్ర ఇన్చార్జిలు హాజరవుతారని తెలిపారు. తెలంగాణలోని 17 పార్లమెంట్ స్థానాలకు గాను 15 స్థానాలు గెలిచే విధంగా కార్యకర్తలకు సమాయతం చేయనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో 7వేలు బూతులు ఉన్నాయని అందరూ బాధ్యులు ఈ కార్యక్రమానికి తరలిరావాలని కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో 263 బూతులు ఉన్నాయని, వీరితో పాటు పార్టీ బాధ్యులు హాజరుకావాలని కోరారు హైదరాబాద్ కు వెళ్లేందుకు త్యాగం కార్యాలయం వద్ద ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు మధ్యాహ్నం మూడు గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పొదిలి శ్రీనివాస్, కాకునూరి బసవయ్య గౌడ్, కిరణ్ కుమార్, తలకొప్పుల సైదులు, దేశిడి శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్దవూర

ఉచిత మెగా వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పి వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, ఎడమ కాలువ మాజీ చైర్మెన్ మలిగిరెడ్డి లింగారెడ్డి అన్నారు. ఆదివారం మండలం లోని నాయినవాణికుంట గ్రామంలో ఆల్విన్ పౌండషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరంను ప్రారంభించి మాట్లాడారు. వాతావరణ పరిస్థితుల కారణంగా మండలంలో మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాదులు వస్తుండడం తో ప్రజలకు సౌకర్యార్థం క్యాంపు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. వైద్య శిబిరంలో 05 రకాల రక్త పరీక్షలు, బీపీ, షుగర్, గైనకాలజీ, ఆర్థో, ఈఎంటీ, ఎక్సరే అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఆరోగ్యం వ్యాపారంగా మారిన నేటి రోజుల్లో సామాజిక దృక్పథంలో పేదవారికి వైద్య సేవలు అందాలనే లక్ష్యంతో గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు, యువజన కాంగ్రెస్ నాయకులు వాసికర్ల వినయ్ రెడ్డి బ్రదర్స్ చేస్తున్న ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. 200 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేసిన నల్గొండ సంకల్ప హాస్పిటల్ వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ బంజారా, ఆదివాసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ శంకర్ నాయక్, వాసికర్ల విక్రమ్ రెడ్డి, మూల శేఖర్ రెడ్డి, అల్విన్ ఫౌండేషన్ చైర్మెన్ బహదూర్‌షా డాక్టర్లు కరీముల్లా, కిషన్, రఘుతేజ, చంద్రిమౌళి, గ్రామస్థులు పాల్గొన్నారు.

దుకాణాలలో తూనికలు, కొలతల శాఖ ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-దేవరకొండ



తూనికలు, కొలతలపై వినియోగదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి వాటిపై అవగాహన కలిగి ఉండాలని తూనికలు, కొలతల శాఖ ఇన్స్పెక్టర్ వల్లపు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం లీగల్ మెట్రాలజీ నల్గొండ ఆధ్వర్యంలో పట్టణంలోని దుకాణ సముదాయాలలో తూనికలు, కొలతల నిర్వహణపై ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, చికెన్, మాంసం, పాల విక్రయ కేంద్రాల పై ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని స్నేహ చికెన్ సెంటర్, దుర్గ పాలకేంద్రంపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయల మార్కెట్లో ఎలక్ట్రానిక్ తూకం మిషిన్లు, తూకాలు కౌంటర్ల యంత్రాల స్టాంపింగ్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. దుకాణం యాజమానులు నెంబరు బాట్లు వాడకుండా రాళ్ల బాట్లతో తక్కువ బరువు తూచి వినియోగదారులను మోసాలకు గురి చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. తనిఖీలలో లైసెన్స్ ఓల్డర్లు సైదులు నాయక్, సైదులు పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలి



నవతెలంగాణ-వేములపల్లి

సాగర్ నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలను కాపాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మొలక పట్నం, సలుకునూరు, మంగాపురం గ్రామాల్లో రైతులతో కలిసి ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో వరి పొలాలు చేతికందే దశలో ఉన్నాయని, చెరువులు ఎండిపోవడంతో, భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వేల ఎకరాల వరి పైర్లు ఎండిపోతున్నాయన్నారు. పంట పొలాలను కాపాడేందుకు తక్షణమే ప్రభుత్వం ఎడమ కాలువ నీటి విడుదల చేయాలన్నారు. గత వాన కాలంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రైతులతో కలిసి గత ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా అప్పటి ప్రభుత్వం వెంటనే స్పందించి మొదటి విడత 12 రోజులు చెరువులు నింపడానికి, తాగు నీటి పేరుతో రెండవ దఫా 12 రోజులు విడుదల చేసి పంటలను కాపాడరన్నారు. మాజీ శాసనసభ్యులు, ప్రస్తుత శాసనసభ్యులు ,జిల్లా మంత్రులు తాగు సాగునీటి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. నీళ్ల విడుదల చేయని పక్షంలో రైతులంతా కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వారి వెంట రైతు సంఘం నాయకులు మద్దిరాల సత్యనారాయణ రెడ్డి ,కోడి రెక్క వెంకన్న, బొమ్మగాని వెంకటయ్య, రె మడాల బిక్షం, మల్లయ్య ,ఎడ్ల శ్రీను, పందుల బిక్షం, వెంకన్న రైతులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | జనవరి 22, 2023 | www.navatelangana.com

ఎయిడ్స్‌పై అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్టీసీబస్టాండ్‌లో వైఆర్‌జీ చైల్డ్ ఫౌండ్ఇండియా ఆధ్వర్యంలో అభినవ కళాజాత వారిచే హెచ్ఐవీ,ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా సంక్రమిస్తుందో వాటిపై ప్రయాణికులకు ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించారు. వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుజాత,సీఎల్‌డబ్లూ జయపాల్ పాల్గొన్నారు.



ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సాంకేతిక నిపుణుడిగా వెంకటేశ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఈనెల చెన్నైలో 22 నుంచి 25 వరకు జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ అథ్లెటిక్స్ విభాగంలో సాంకేతిక నిపుణుడిగా సూర్యాపేటకు చెందిన చెరుకు వెంకటేశ్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తనకుసహకరించిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ స్టాంలీ జోన్స్ మరియు సారంగపాణిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈయన ఎన్నిక పట్ల సూర్యాపేట అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, అసోసియేషన్ సభ్యులు మందడి కిరణ్‌కుమార్, ఎం.శ్రీనివాసులు, లోడంగి సైదులు, మేరే సునీత, కార్తీక్‌రెడ్డి, పరమేష్ తదితరులు అభినందనలు తెలిపారు.



బీఆర్ఎస్‌లో అవిశ్వాసాల అలజడి

- స్వపక్షంలోనే విపక్షం
- అసమ్మతి కౌన్సిలర్లతో కాంగ్రెసు దోస్తీ
- జగదీశ్‌రెడ్డికి మాజీ ఎమ్మెల్యేలకు సవాల్‌గా మారిన అవిశ్వాసాల కుంపటి,
- 23 న నేరేడుచర్ల,24న హుజూర్‌నగర్,27 న సూర్యాపేట,కోదాడలలో అవిశ్వాస తీర్మానం
- విప్ జారీ చేసిన సైదిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మున్సిపాలిటీలలోని బీఆర్ఎస్ చైర్మెన్,వైస్‌చైర్మెన్లపై పెట్టిన అవిశ్వాసాల తీర్మానం జిల్లాలో అలజడి సృష్టిస్తుంది.2020 లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, తిరుమలగిరి, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకోగా ప్రస్తుతం తిరుమలగిరి మినహా అన్నింట్లోనూ అవిశ్వాస పర్వాలు మొదలయ్యాయి. సూర్యాపేట, కోదాడ,నేరేడు చర్ల,హుజూర్ నగర్ పురపాలక సంఘాల్లో చైర్ పర్సన్,వైస్‌చైర్మెన్‌లకు స్వపక్షంలోని కౌన్సిలర్లతోనే వారి పదవులకు ముప్పు ఏర్పడింది.గడచిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్‌కు చెందిన కొన్ని మున్సిపాలిటీలో బలం లేకపోయినప్పటికీ జిల్లాలో చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్ పదవులను స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. చైర్పర్సన్ లపై అవిశ్వాసం పెట్టాలంటే నాలుగేండ్లు ఆగాల్సిందేనని ప్రభుత్వం నిబంధన విధించినది.కాగా ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాలిటీలలో అవిశ్వాసాలు జోరందుకున్నాయి.దీంతో నాలుగు మున్సిపాలిటీ లలో నెలకొన్న అవిశ్వాస తీర్మానాలు చర్చనీయాంశంగా మారాయి. ఆ పార్టీలో స్వపక్షంలోనే విపక్షం నెలకొనడంతో ఆ పార్టీలో హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్,సైదిరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులలో గుబులు రేకెత్తిస్తుంది.

ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మెన్ల పదవి కాలం ఈ నెలతో నాలుగేండ్లు పూర్తి చేసుకోవడంతో బీఆర్ఎస్‌లోని అసమ్మతి కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరి అవిశ్వాస తీర్మానానికి తెరలేపుతున్నారు. కాగా సూర్యాపేట చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్‌లపై బీఆర్ఎస్‌లో ఉన్న 16 మంది కౌన్సిలర్లు అసమ్మతి బావుటా ఎగురవేశారు.చైర్‌పర్సన్,వైస్‌చైర్మెన్లను దించాల్సిందేనని అసమ్మతి కౌన్సిలర్లు కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తూ ఈ విషయాన్ని జగదీశ్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో ఆయన ఇరువర్గాలను సమావేశపరిచి సర్దుబాటు చేశారు.అయినప్పటికి ఎవ్వరిలో కూడా మార్పు రాలేదు.ఈ క్రమంలో వీరి మధ్య నెలకొన్న విభేదాలను కాంగ్రెస్,బీజేపీ, బీఎస్పీ కౌన్సిలర్లు, నాయకులు తమకు అనుకూలంగా మార్చుకు నేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్టు సమాచారం.ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన 16 మంది అసమ్మతి కౌన్సిలర్లు, కాంగ్రెస్‌కు చెందిన 8 మంది,బీజేపీ,బీఎస్పీలకు చెందిన 8 మంది కౌన్సిలర్లతో కలుపుకొని మొత్తం 32 మంది అవిశ్వాస తీర్మానం పెట్టిన విషయం తెల్సిందే.అవిశ్వాసం సమయంలో 32 మంది కౌన్సిలర్లు అనుకూలంగా ఉంటేనే అవిశ్వాసం సాధ్యం. అవిశ్వాస నోటీసుపై ఈ నెల 27వ తేదీన కలెక్టర్ సమావేశం ఏర్పాటుచేశారు. అవిశ్వాసం పట్ల జగదీశ్‌రెడ్డి కలత చెందినట్లు తెలిసింది. అసమ్మతి బావుటా ఎగురవేసిన కౌన్సిలర్లు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉండటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నట్లు తెలిసింది.ఈ క్రమంలో ఆయన మిగిలిన కౌన్సిలర్లను క్యాంపుకు తరలించినట్లుగా తెలుస్తోంది.అదేవిధంగా అవిశ్వాస ఎత్తుగడలను చిత్తు చేయడానికి ఆయన పావులు కదుపుతున్నట్లు తెలిసింది.ఇక కోదాడలో మునిసిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, వైస్‌చైర్‌పర్సన్ పద్మలపై కూడా అవిశ్వాస నోటీసులు ఇచ్చారు. అయితే అధికారులు సరైన పద్ధతిలో నోటీసులు ఇవ్వలేదని వారిద్దరూ కోర్టుకు వెళ్లడంతో సమావేశం నిర్వహణకు జాప్యం జరిగింది.కాగా ఇటీవలే వచ్చిన కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈనెల 27 వ తేదన అధికారులుఅవిశ్వాసం పెట్టనున్నారు. ఇక్కడ కౌన్సిలర్లు ఎమ్మెల్యే పద్మావతి టచ్ లోకి వెళ్లారు.ఆమె ఇక్కడ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ అవిశ్వాసంపై దృష్టి సారిస్తున్నారు.అదేవిధంగా హుజూర్‌నగర్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వర్‌రావుపై ఈ నెల 24 వ తేదీన అవిశ్వాసంపై ఓటింగ్ జరుగనుంది.ఇక్కడ బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మద్దతుతో అవిశ్వాసానికి తెర లేపారు.కాగా ఇక్కడ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి బీఆర్ఎస్ కౌన్సిలర్లకు రిజిస్టర్ పోస్టుల ద్వారా విప్‌లు జారీ చేశారు.విప్ చెల్లదని అవిశ్వాస తీర్మానం పెట్టిన కౌన్సిలర్లు కొట్టిపారేశారు. కాగా కౌన్సిలర్లలో మాత్రం టెన్షన్ పెరిగింది.ఇక నేరేడుచర్ల మున్సిపల్‌చైర్మెన్ జయబాబు పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు అధికారులు ఈ నెల 23వ తేదీని నిర్ణయించారు.ఇక్కడ 15మంది కౌన్సిలర్లు ఉండగా, 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి రాజీనామా చేశారు. చైర్మెన్ జయబాబును మినహాయిస్తే 12 మంది కౌన్సిలర్లు క్యాంపునకు వెళ్లారు. 15 వార్డుల్లో ఏడు కాంగ్రెస్, ఏడు బీఆర్ఎస్, ఒక స్థానాన్ని సీపీఎం గెలుచుకున్నాయి.కాగా బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన శ్రీలత రాజీనామాతో బలం ఆరుకు పడిపోయింది. బీఆర్ఎస్కు చెందిన నలుగురు కాంగ్రెస్‌లో చేరగా, మరో ఇద్దరు బీఆర్ఎస్‌లో ఉన్నా కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. 6వ వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్లో చేరతానని ప్రకటించి క్యాంపునకు వెళ్లారు.దీంతో చైర్మెన్ జయబాబు ఒక్కరే మిగిలారు.ప్రస్తుతం కౌన్సిలర్స్ అంతా కూడా క్యాంపులో వున్నారు.ఈ రకంగా నాలుగు మున్సిపాలిటీ లలో నెలకొన్న అవిశ్వాసాలు ఎలాంటి పరిణామాలకు దారితీస్తాయో అనే ఆతృత జిల్లాలో నెలకొంది.

ఘనంగా పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలపరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1995-1996 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం మండలపరిధిలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1995- 96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డ వారంతా వారి హోదాలను మరిచి ఒకరికొకరు కలుసుకొని వారి వారి కుటుంబ పరిస్థితులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమర వేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. చాలా సంవత్సరాల తర్వాత ఈ పాఠశాలలో తమ విద్యార్థులను తోటి ఉపాధ్యాయులు ను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్య నేర్పిన ఉపాధ్యాయులు ఎస్.రాంరెడ్డి, మంద పద్మారెడ్డి, కొండల్‌రెడ్డి, దేవదాస్, జోసెఫ్, వెంకటనర్సయ్య, ఎండి ఆదిల్ పాషా, డి శ్రీనివాస్, 96 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజల గొంతుకగా 'నవ తెలంగాణ'

- ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతి

నవతెలంగాణ-కోదాడరూరల్



ప్రజల గొంతుకగా ప్రజా సమస్యల వెలికితీయడంలో ముందు వరుసలో ఉండే పత్రిక నవతెలంగాణ అని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.అనంతరం నవతెలంగాణ పత్రికకు సంబంధించిన 2024 డైరీని ఎమ్మెల్యేకు బహూకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, వార్డు కౌన్సిలర్ కందుల కోటేశ్వరరావు, పెండెం వెంకటేశ్వర్లు, షాబుద్దీన్, జర్నలిస్టులు చలిగంటి దామోదర్, పురుషోత్తం, సిరికొండ శ్రీనివాస్, పగడాల వాసు, నరేష్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

విహారయాత్రలో కౌన్సిలర్లు పడకేసిన పారిశుధ్యం

- పట్టించుకోని ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో ప్రజా సమస్యలు రోజురోజుకూ పెరుగుతుంటే వాటిని పరిష్కరించాల్సిన కౌన్సిలర్లు విహార యాత్రలో మునిగి తేలుతున్నారని సీపీఐ(ఎం) వన్‌టౌన్ కార్యదర్శి వల్లపుదాసు సాయికుమార్ విమర్శించారు.ఆదివారం స్థానిక 26వ వార్డులో నిర్వహించిన శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు.పట్టణ ప్రజలు తమను ఉద్ధరిస్తారని ఓట్లు వేసి కౌన్సిలర్లను గెలిపిస్తే ప్రజాసమస్యలను గాలికి వదిలి విహారయాత్రలో మునికి తేలుతున్నారని విమర్శించారు.పట్టణంలో అనేక వార్డులలో మౌలిక సమస్యలు పరిష్కారం కాక పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ కౌన్సిలర్లకు అవిశ్వాసం మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేకపోవడం దురదృష్టకరమన్నారు. మున్సిపాలిటీలో కమ్యూనిస్టు పార్టీలకు ప్రాతినిధ్యం ఉంటే ఇలాంటి పరిస్థితి దాపరించేది కాదన్నారు.పట్టణంలో దోమల నివారణకు చర్యలు చేపట్టడంలో పాలకవర్గం విఫలమైందన్నారు.పట్టణలో శివారు ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టడంలో మున్సిపల్ పాలకవర్గం విఫలమైందన్నారు.పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమకారాచరణ రూపొందిస్తామన్నారు. షేక్ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అర్వపల్లి లింగయ్య, పట్టణ కమిటీ సభ్యులు షేక్ జహంగీర్, సభ్యులు ఇమామ్, శ్రావణ్, సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య రాముల వారి అక్షింతల పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల

అయోధ్య శ్రీరామ జన్మభూమి నుండి అక్షింతలు మన తండాకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని తండా ప్రజలు అన్నారు. అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు,శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను హాలవత్‌తండాలో ఉన్న ఉదయ్ హనుమాన్ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ ఆధ్వర్యంలో జై శ్రీరామ్ నామ స్మరణతో తండాలోని ఇటింటికి అక్షింతలు,శ్రీరామ చిత్రపటాలు, కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, దేవుల, శంకర్, రమేష్, లచ్చు, సంతోష్, గిరి, వెంకటేష్, నాగు, గణేష్, సు,బాలు, అశోక్, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో యువకుడు మృతి

నవతెలంగాణ-మద్దిరాల



ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో యువకుడు మృతి చెందిన సంఘటన మండలకేంద్రంలో ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన అల్లి రవి (20)మండలకేంద్రంలో ఒక స్కూటర్ మెకానిక్ సెంటర్‌లో మెకానిక్‌గా పని చేస్తున్నాడు.రోజు వారి పనిలో భాగంగా మధ్యాహ్నం మోటార్ సైకిల్‌ను వాటర్ సర్వీస్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో తీవ్రంగా గాయపడ్డాడు.స్థానికులు గమనించి రవిని బతికించడం కోసం ం తోటి స్నేహితులు పీసీఆర్ చేసి మెరుగైన వైద్యం కోసం 108కు సమాచారం అందించి సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయాడని తెలిపారు. ఈ మరణం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగానే జరిగింది. కొన్ని రోజులుగా ఈ ఏరియా మొత్తం ఇంట్లో కరెంట్ షాక్ వస్తుందని చెప్పిన సరి చేయలేదని ముమ్మాటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే రవి మృతి చెందాడని ఆరోపించారు.చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు.

నేడు బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను ఊరూరా జరుపుకుందాం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

అయోధ్యలో బాల రాముడు ప్రాణ ప్రతిష్ఠ వేడుకలను పల్లెలలో వైభవోపేతంగా జరుపుకుందామని పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ 560 ఏండ్ల చరిత్రను తిరగరాస్తు, 75 ఏళ్ల స్వతంత్ర భారతావని గుండెలు పరవశించేలా ప్రధాని నరేంద్ర మోడీ చేతులమీదుగా నేడుఅయోధ్యలో నిర్వహిస్తున్న బాలరాముడి ప్రాణప్రతిష్ఠ అపురూపఘట్టం ఆనందభరితమన్నారు.

కార్మికులంతా సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కార్మికులంతా సంక్షేమబోర్డులో సభ్యులుగా చేరాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.పట్టణంలోని అనుముల లింగయ్య భవన్లో ఆదివారం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ తప్పనిసరిగా సంక్షేమ బోర్డులో సభ్యత్వం తీసుకోవాలన్నారు.సభ్యులుగా నమోదైన వారి పిల్లల వివాహాలకు ప్రభుత్వం రూ.లక్ష సహాయం చేయాలన్నారు.అదేవిధంగా 60 ఏండ్లు నిండిన కార్మికులందరికీ రూ.10వేల పెన్షన్ ఇవ్వాలని కార్మికుల అడ్డా వద్ద షెడ్లు నిర్మించి మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు.ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించా లన్నారు. సాధారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సహాయకార్యదర్శి జక్కుల రమేష్, వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.శ్రీనివాస్ రెడ్డి,బి.రమేష్, పాలడుగురాజు, జక్కుల రమేష్, లింగాలఅనిత, బాలశౌరి, తులసి, తమ్మిశెట్టిసాగర్,బాలరాజు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి భాష మార్చుకోవాలి

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను దూషిస్తూ సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని రాజ్యసభ సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు.ఆదివారం స్థానిక బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమం నడిపి తెలంగాణ రాష్ట్రం సాధించి, ముఖ్యమంత్రిగా పదేండ్లపాటు పనిచేసి తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే అగ్ర స్థానంలో నిలిపిన కేసీఆర్‌ను బొంద పెడతామంటూ రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ పర్యటన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చులకన చేసి మాట్లాడడం దురదృష్టకరమన్నారు.రేవంత్‌రెడ్డి ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి తన మాట నిలుపుకొని హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికలలో 420 హామీలు ఇచ్చిందని, వాటిని అమలు చేయకపోతే ప్రజలు ఆపార్టీ కి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.సోమవారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో జరిగే నల్గొండ ఎంపీ నియోజకవర్గం స్థాయి బీఆర్ఎస్ సమీక్షా సమావేశంలో జిల్లా నుండి బీఆర్ఎస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాదిభిక్షం, జిల్లా నాయకులు బండారు రాజా పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



నవతెలంగాణ-మఠంపల్లి

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు ఆదివారం భారీనీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రన్‌మియా,నీలా భాయ్, సంతోషికుమారి, లింగమ్మ, బి.కుమారి, బి.నాగమణి, డి.చిన్ని, బి.పార్వతి,ఎం.నాగలక్ష్మి, బి.పద్మ,రత్నకుమారి,కవిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న ప్రధాని మోడీ

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

దేశంలో రాముడు పేరుతోటి రాజకీయం చేస్తూ హిందూమతాన్ని ప్రోత్సహిస్తూ,ఇతర మతాల పట్ల విద్వేషాన్ని కనబరుస్తూ, దేశ ఐక్యతను సమానత్వాన్ని సౌభ్రాతృత్వాన్ని మోడీ దెబ్బతీస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఏపూరు గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.దేశంలో మోడీ ప్రధానమంత్రి అయ్యాక ఎన్నికలు వచ్చే ముందు ఏదో ఒక విధంగా మతం పేరుతో, దేశభక్తి పేరుతోటి ప్రజల్ని రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటూ ప్రభుత్వ ఏర్పాటుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.ఒకసారి చైనా పేరుతోటి మరొకసారి పాకిస్తాన్, కలికిస్తాను పేరుతోటి వివిధ రూపాల్లో,వివిధ పేర్లతోటి ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన దేశభక్తి పేరుతోటి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చి, ప్రజలకు తప్పుడు సమాచారం ఇచ్చి, ప్రజల్ని అభద్రత వైపు నెట్టివేస్తూ దేశంలో మతోన్మాద రాజకీయాల్ని, పాసిజాన్ని పెంచి పోషిస్తూ నిజానిజాలను దాసి ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు.అదేవిధంగా ఇప్పుడు ఎన్నికలు వస్తున్న సందర్భంగా పూర్తికాని రాముడు గుడిలో రాముని విగ్రహాన్ని స్థాపించడం వచ్చేసారి ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని రాముడు పేరు తోటి నేడు దేశంలో రాజకీయం చేస్తున్నాడని అన్నారు. ప్రజలు పేదరికంతోటి అల్లాడుతుంటే పేదరికాన్ని నిర్మూలించకుండా ఫ్యాషన్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు విద్యావైద్యం అందించాల్సింది పోయి మతం పేరుతోటి మనుషుల మధ్య అంతరాలు సృష్టిస్తూ మరణహోమం సృష్టిస్తున్నారన్నారు.ఈ ప్రమాదాన్ని లౌకికశక్తులు, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ప్రజలు అర్థం చేసుకుని మోడీ మతోన్మాదానికి, పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కోటగోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నర్సింహారావు, వీరబోయిన రవి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, డీవైఎఫ్ఐ నాయకులు సానబోయిన ఉపేందర్, వెలుగుమధు చేగువేరా, శ్రీను,సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న, సతీష్ , మహేష్ పాల్గొన్నారు.



కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్



నవతెలంగాణ-సూర్యాపేట

కష్టజీవుల రాజ్యాన్ని నిర్మించిన మహానేత లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డిభవన్‌లో ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ కార్మికోద్యమ నేత లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో ట్రేడ్ యూనియన్ లు ఉండాలని చెప్పి తద్వారా పార్టీని ఎలా నిర్మించుకోవాలో అనేక సూచనలు చేశారని తెలిపారు.మహిళల హక్కుల కోసం సంఘాలు పెట్టాలని లెనిన్ మొట్టమొదట ప్రతిపాదన పెట్టారన్నారు. బలమైన కమ్యూనిస్టు పార్టీని ఎలా నిర్మించాలో తన పుస్తకాల ద్వారా వివరించారని గుర్తు చేశారు. లెనిన్ స్ఫూర్తితో నేడు దేశంలో రాష్ట్రంలో పాలక పార్టీలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక వేతనాలకు వ్యతిరేకంగా బలమైన కమ్యూనిస్టు పార్టీని నిర్మాణం చేసుకొని పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు,కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు జె.నరసింహారావు,వీరబోయినరవి, తెలంగాణ సాయుధ పోరాటయోధులు పారేపల్లి వెంకయ్య, కలగానిసోమయ్య, పట్టణ నాయకులు వల్లపుదాసుసాయికుమార్, అర్వపల్లి లింగయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

సూర్యాపేటకలెక్టరేట్:ప్రపంచవ్యాప్తంగా కార్మికుల పేద వర్గ జీవితాలలో వెలుగులు నింపుతూ వారి గుండెల్లో సజీవంగా జీవించి ఉన్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయం ధరభిక్షం భవనంలో లెనిన్ వంద సంవత్సరాల నిండిన వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లతో కలిసి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, ప్రముఖ జర్నలిస్టు దేగల జనార్ధన్, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నీలా శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, నిమ్మల ప్రభాకర్ పాల్గొన్నారు..

తారామండోదరి జీవితాలు నేటి నారీమణులకు ఆదర్శాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

మహా ప్రతివతలైన తారామండోదరి అరుంధతి తదితరుల జీవితాలు నేటి మహిళలకు ఆదర్శాలని గుంటూరు శారదా మఠం అధ్యక్షులు ప్రవ్రాజీక భవాని ప్రాణమాతాజీ అన్నారు.స్థానిక టౌన్‌హాల్‌లో రెండు రోజులుగా రామకృష్ణ వివేకానంద బావ ప్రచార పరిషత్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఐదవ భక్త సమ్మేళనంలో పాల్గొని ఆమె ప్రసంగించారు.ఈ సమ్మేళనంలో పలువురు స్వామీజీలు మాతాజీలు రామకృష్ణ వివేకానందుడి యొక్క బోధనలు గురించి చేసిన ప్రసంగాలు, వక్తల ప్రసంగాలు సబికులను ఆకట్టుకున్నాయి ఉత్తేజపరిచాయి.రామకృష్ణ సేవా సమితి నూతన భవనాన్ని రామకృష్ణ మిషన్ విజయవాడ అధ్యక్షులు స్వామి వినిచ్చిలానందజీ ప్రారంభించారు.అదేవిధంగా కంప్యూటర్ కేంద్రాన్ని శ్రీ తికంఠానందాజీ ప్రారంభించారు మాతృ ప్రేమ గురించి ప్రాణమాతాజీ బోధనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.వందేమాతరం ఫౌండేషన్ రవీందర్‌రావు అద్భుతంగా ప్రసంగించారు.రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి బోధమయానందజీ ప్రసంగం అద్భుతంగా సాగింది.ఈ కార్యక్రమంలో రంగాచార్యులు తన్వి డ్యాన్స్ స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అనొత్యాలు ఆకట్టుకున్నాయి.అనంతరం జ్ఞాపకాలు అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక రామకృష్ణ సేవా సమితి నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం భవనంలో సంఘం సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బిర్లా ఐలయ్యను పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనం తరం పట్టణంలో శ్రీ సీతారాం మోటార్స్ సర్వీస్ సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీరామ ఇంటర్నెట్ జీరాక్స్ సెంటర్ సేవలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, ఎంపీపీలు జి అశోక్, శ్రీశైలం, ఎంపీటీసీ ఆర్.ప్రశాంత్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పసుపునూర్ వీరేశం, సముద్రాల సత్యం, అయిత వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నిరుపేద ప్రజల పక్షపాతి బండ్రు నర్సింహులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పేద ప్రజల పక్షపాతి బండ్రు నరసింహులు అని ,రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం బండ్రు నివాసం వద్ద, అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు, బండ్రు విమల భాస్కర్, కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ్ శోభారాణిలతో కలిసి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.నర్సింహులు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో నరసింహులు కుటుంబ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర రోడ్డుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయములోని స్టేట్ ఛాంబర్‌లో ఆయన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, రోడ్లు భవనాలు, పంచాయితీరాజ్ శాఖల ఇంజనీర్లతో రాయగిరి వద్ద పది ఎకరాల స్థలంలో నిర్మాణం చేపట్టే మల్టీపర్పస్ స్టేడియం, యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని సందర్శించే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా తీసుకునే చర్యలపై సమీక్షించారు.రూ.33.50 కోట్లతో చేపట్టే మల్టీపర్పస్ స్టేడియం సంబంధించి నిర్మాణాలకు సంబంధించిన డీపీఆర్ నాలుగు రోజుల్లో పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మీడియా వారితో మాట్లాడుతూ..... సౌత్ ఇండియాలో ఎక్కడా లేని విధంగా భువనగిరిలో మోడల్ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేస్తామని, రెండు నెలల్లో టెండర్ పనులు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ లెవల్‌లో ఏ పోటీలు జరిగినా హైదరాబాదు దగ్గరలో ఇక్కడ నిర్వహించే విధంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. భువనగిరి ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు కూడా రెండు మాసాలలో టెండర్ పనులు పూర్తి చేసుకొని భువనగిరి ఖిల్లాను ఒక టూరిజం స్పాట్‌గా చేయాలని నిర్ణయం తీసుకున్నామని, కేంద్ర



నిధులు సరిపోకపోతే రాష్ట్ర నిధులు వాడుకొంటామని, వంద కోట్లు రిలీజ్ అయ్యాయని తెలిపారు. ఎయిమ్స్ లో వసతులు పెంచడంలో భాగంగా రెండు టవర్స్ పనులు వేగంగా జరుగుతున్నాయని, ఇంకా వసతులు పెంచుకుంటామని తెలిపారు. ధర్మారెడ్డికాలువ, బునాదిగాని కాలువ, బస్వాపూర్, ఆర్.అండ్.ఆర్. ప్యాకేజీకి సంబంధించిన రైతుల ఆందోళనలు పరిష్కరిస్తామని, ఆర్అండ్ఆర్. ప్యాకేజీలో 18ఏండ్లు దాటిని వారిని కూడా చేర్చాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. యాదగిరిగుట్టలో భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతుల కల్పనకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని ఆహ్వానించి తగిన చర్యలు తీసుకుంటామని, నష్టపోయిన వారిని ఆదుకుంటామని తెలిపారు. కొలనుపాకలో రూ.15 కోట్ల ఆర్అండ్‌బీ నిధులతో బిడ్జితో పాటు జైన దేవాలయం దాటే వరకు రోడ్డు వెడల్పు చేస్తామని, కొత్త రోడ్డు వేస్తామని, కొలనుపాక సెంటర్ నుండి జైన దేవాలయం వరకు స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తామని, పర్యాటక ప్రాంతంగా నిలుపుతామని, ఈనెల 24న బిడ్జి పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వచ్చి 40 రోజులే అయ్యిందని, తెలంగాణను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని, ప్రతి రోజూ 30 లక్షల నుండి 35 లక్షల మంది మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణిస్తున్నారని, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వైద్య సేవలకు పది లక్షలకు పెంచామని తెలిపారు. మిగిలిన నాలుగు గ్యారెంటీలను దశలవారిగా అమలుపరుస్తామని, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తామని, విద్యుత్ సబ్ స్టేషన్లలలో లాగ్ బుక్ లు పెట్టిస్తున్నామని, అలాగే చెప్పని హామీలకు కూడా అమలు చేస్తున్నామని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజా ప్రతినిధులందరూ ప్రజలకు అందుబాటులో వుంటారని అన్నారు. భువనగిరి, ఆలేరు నియోజక వర్గాలకు 60 కోట్ల చొప్పున ఆర్అండ్‌బీ నిధుల నుండి బిడ్జి నిర్మాణాలకు కేటాయించడం జరిగిందని, రుద్రవెల్లి బిడ్జి, సంగెం బిడ్జి, బొల్లెపల్లి, అనాజీపురం రోడ్లు శాంక్షన్ అయ్యాయని, భువనగిరి మున్సిపాలిటీ అండర్ డ్రైనేజీ పనులు చేస్తామని తెలిపారు. త్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం జరుగుతుందని, అర్బన్, సెమీ అర్బన్, రూరల్ నిబంధనల ప్రకారం చేపడతామని, సూటబుల్ పరిహారం అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు త్వరలో ప్రారంభిస్తామని, గ్రామానికి వంద ఇండ్లు చొప్పున గ్రామ సభల ద్వారా ఎంపిక చేసి ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీబీ శివరాంరెడ్డి, ఆర్డీఓ అమరేందర్, జెడ్పీమాజీ చైర్మెన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మీ చెక్కులు అందజేత



నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 22న మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 37 కల్యాణలక్ష్మీ షాది ముబారక్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ జరుగుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.లబ్దిదారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, మిత్రపక్షాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

చావా ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-వలిగొండరూరల్



చావా ఫౌండేషన్ వారు పేదప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.పల్లె పల్లెనా వైద్యం అనే నినాదంతో వారు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని, వారి సేవలు ఎంతో అభినందనీయమన్నారు.రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, కుసంగి రాములు, వైద్యులు రాజ్‌కుమార్, ఆశ్లేష తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వం అమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లా నాయకులు మొరిగాడి రమేశ్,ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ. ఎక్బాల్ డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణంలో ఆదివారం హమాలీ కార్మికులనుద్దేశించి వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల పైన భారంపడే విధంగా చర్యలు తీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగుకోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు.కార్మికులను చైతన్యపరిచి వారి హక్కుల సాధన కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తూ పోరాటాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్మికులకు ఇళ్లు,స్థలాలు, పెన్షన్లు సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగిరేకుల సత్యనారాయణ, గోపాల జగన్, చిన్ని సుధాకర్, సుంకరి బాలరాజు, ఎగ్గిడి ఐలయ్య మడిపెల్లి భిక్షపతి, బండ సిద్ధులు, పుప్పాల నాగయ్య, శివ, రేగుబీరయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20 ఏండ్ల నుండి స్కావెంజర్‌గా సేవలందిస్తున్న భూపతిమీనమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది.కాగా జై భీమ్ యూత్ అసోసియేషన్ వారు ఆదివారం రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా వారి కుటుంబానికి కీ॥శే చీర బీరప్ప జ్ఞాపకార్థం వారి కుమారుడు చీర మహిపాల్ 25 కిలోల బియ్యం ఆర్థికసాయంగా అందజేశారు.అదేవిధంగా 2003–2004 10వ తరగతి బ్యాచ్‌కి విద్యార్థులు రూ.5వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మోత్కుపల్లి ప్రవీణ్, భూపతి బాలరాజు, జుకంటి ప్రవీణ్ కుమార్ చీర మహిపాల్, భూపతి కిషన్, భూపతి మహేష్, టి.సిద్ధులు, శ్రీకాంత్, నరుండ్ల కర్నాకర్, ఎండి అక్బర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని బోగారం గ్రామంలో అనారోగ్యంతో పొట్టబత్తిని సత్తెమ్మ మృతి చెందడంతో గ్రామానికి చెందిన వ్యాపారవేత్త కూనూరు సాయికుమార్‌గౌడ్ ఆదివారం సత్తెమ్మ భౌతికకా యాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. నివాళు లర్పించిన వారిలో ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకులు కునూరు నరేష్‌గౌడ్, రచ్చ యాదగిరి,జెల్లా శ్రీనివాస్, రచ్చ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

గొల్నేపల్లి జెడ్పీహెచ్ఎస్ వలిగొండ మండలం 1977–98 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైవే 9 హెూటల్ చౌటుప్పల్‌లో ఆదివారం నిర్వహించారు.ఆనాటి ప్రధానోపా ధ్యాయులు శివగల్ల నర్సింహ, సీహెచ్. రూపన్‌కుమార్‌లను ఉపాధ్యా యులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు 26 సంవత్సరాలు తర్వాత కలుసు కోవడం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉమేష్, అజయ్ కుమార్, శరత్ బాబు, లింగస్వామి, శ్రీలత దేవకమ్మశైలజ, నాగమణి,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు బెంచీలు బహూకరణ

నవతెలంగాణ-బొమ్మలరామరం



గ్రామీణ పిల్లలు చదువుకుంటేనే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని స్ట్రీట్ కాస్ ప్రెసిడెంట్ గ్రంథ అన్నారు.బొమ్మలరామారం మండలంలోని కంచలతండా గ్రామంలోని మండల పరిషత్ స్కూల్‌కు స్ట్రీట్ కాస్ బృందం డెస్క్ బెంచీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు శోభారాణి, ఎంపీటీసీ ధీరావత్ శ్రీహరినాయక్,యువతలు మాలోత్ వినోద్, దీరవత్ సుమన్‌నాయక్, ధీరావత్ శ్రీనివాస్ నాయక్, మాలోత్ రాజ్‌కుమార్‌నాయక్, ఉడతల రాజేష్ పాల్గొన్నారు.

'క్రీడలతో మానసికోల్లాసం'

నవతెలంగాణ-ఆలేరుటౌను

క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహద పడతాయని, ప్రముఖ విద్యావేత్త గాదె సోమిరెడ్డి అన్నారు.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో డివిజన్ స్థాయి క్రికెట్ క్రీడాపోటీలు నిర్వాహకులు రెండు వారాలపాటు నిర్వహించగా, క్రీడల ముగింపు సందర్భాన్ని పురస్క రించుకొని ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ శ్రీకాంత్, విన్న రర్రుగా రమేష్ , మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా రోహిత్ ఎంపికయ్యారు. విజేతలకు ట్రోఫీ కప్పులు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్ర మంలో రఘుపతిరెడ్డి, బండ వీరమల్లయ్య, సిద్దులు, విజయేందర్‌రెడ్డి, నర్సింహులు, డాక్టర్ రమేష్, అమృతం బాలరాజు, మామడాల భాను,అశోక్, ప్రవీణ్, భాస్కర్ పాల్గొన్నారు.



యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా ఉట్కూరి సురేష్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయన నివాసం వద్ద ఆదివారం, ఆలేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, మండలంలోని మందనపల్లి గ్రామానికి చెందిన ఉట్కూరు సురేష్ నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఎలిమినేటి సురేష్ ఉత్తర్వుల మేరకు నియామకం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి కాంగ్రెస్‌ను పటిష్ఠంగా బలోపేతం చేస్తూ, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ అన్ని విభాగాల్లో ముందు ఉండే విధంగా పని చేస్తా అన్నారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి లకి ,ఆలేరు మండల ఎంపీపీ గందమల్ల అశోక్, కాంగ్రెస్ ఆలేరు మండల అధ్యక్షుడు కాంద్రోజు వెంకటేశ్వరరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి కర్రేఅజయ్, యూత్ కాంగ్రెస్ భువనగిరి జిల్లా జనరల్ సెక్రెటరీ కాంద్రాజు శివశంకర్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు పర్రె రమేష్ ,గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు కంతి మధు, కొలనుపాక వార్డు మెంబర్ అమృతం బాలరాజు, మహేష్, సీ హెచ్ మధు, ఎన్. మధు బాలరాజు, ప్రవీణ్, సురేష్‌రెడ్డి, మల్లేష్,చింటూ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు చేయూతనిద్దాం

నవతెలంగాణ-భువనగిరి



భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న సీఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు పునర్వైభవానికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఆ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పిలుపునిచ్చారు.ఆదివారం జూనియర్ కళాశాల ప్రాంగణంలో కొలుపుల వివేకానంద అధ్యక్షతన పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కళాశాల సమస్యలను ప్రస్తావించారు. భవిష్యత్‌లో పునర్ వైభవం తీసుకురావడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలువురు ప్రసంగించారు.పూర్వ విద్యార్థి తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మెన్ పెంట నర్సింహ మాట్లాడారు. ఈ కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఉద్యోగ వ్యాపార వాణిజ్య సంక్షేమ రంగాలలో పనిచేస్తూ అనేక ఉన్నతమైన పదవులలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.విద్యార్థులను తయారు చేసిన కళాశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అధునాతనమైన విద్యా విధానం తీసుకురావాలన్నారు. ప్రభుత్వంతో పాటు పూర్వ విద్యార్థులు దీనికి నడుము బిగించాలని కోరారు. కొలుపుల వివేకానంద స్వాగత ఉపన్యాసం చేశారు ఫిబ్రవరి 4న ఇదే ప్రాంగణంలో మరో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమారి సుధాకర్‌రెడ్డి, అతికం లక్ష్మీనారాయణ జైని రవీందర్, హమీద్, కుక్క దూగ సోమయ్య, చింతల కిష్టయ్య ఎండి హైమద్. పిసరి లింగారెడ్డి, సాదు విజయకుమార్,జహంగీర్, జైని వెంకటేశ్వర్లు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దొంత బాలరాజు, కృపాకర్, రాజు, నాగరాజు, గంధమల్ల రవి, మనోరంజన్ రెడ్డి, మామిడి వెంకట్‌రెడ్డి, రాజా పాల్గొన్నారు.

సైబర్‌నేరాలు,సీసీకెమెరాల ఉపయోగంపై అవగాహన

నవతెలంగాణ-బోధన్‌పోచంపల్లి



రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు చౌటుప్పల్ ఏసిపి మొగులయ్య నేతత్వంలో పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో శాంతినికేతన్ పాఠశాల విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ కళాబృందం ఇన్చార్జి బండ్ల కృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం పాఠశాల విద్యార్థులకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆన్లైన్ ఆటలాడి మోసపోవద్దన్నారు. గుర్తు తెలియని వ్యక్తులతో ఆన్లైన్లో చాట్ చేయవద్దని వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్ సమాచార మిత్రులతో పంచుకోవద్దని బ్యాంక్ ఎకౌంట్ కు సంబంధించిన వివరాలు గోప్యంగా ఉంచుకోవాలన్నారు.గుర్తుతెలియని వ్యక్తుల బైకులపై ప్రయాణించవద్దని మైనర్లు వాహనాలు నడపవద్దన్నారు.విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే సైబర్ క్రైమ్ 1930 డయల్ నెంబర్‌కు అదే విధంగా 100 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పోలీసులకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది.పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్‌రెడ్డి,ఉపాధ్యాయులు శ్యామల,సుధ, లలిత, సంధ్య,శారద, రవళి, సునీత, సంతోష, అంకిత, మౌనిక పాల్గొన్నారు.

కమ్యూనిస్టు విప్లవ యోధుడు లెనిన్

నవతెలంగాణ-భువనగిరి

20వ శతాబ్దపు అత్యంత ముఖ్యమైన ప్రభావవంతమైన వ్యక్తి లెనిన్ అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పేర్కొన్నారు. ఆదివారం లెనిన్ శత వర్ధంతి పురస్కరించుకొని ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి సుందరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి ప్రపంచ యుద్ధాన్ని యూరప్ వ్యాప్త శ్రామిక వర్గ విప్లవంగా మార్చాలని లెనిన్ ప్రచారం చేశాడన్నారు. అతను రచించిన రచనలతో అందరూ ప్రభావితమై సామ్రాజ్యవాదం మెడలు వంచారని తెలిపారు శ్రామిక వర్గానికి అండగా ఉండి అనేక విప్లవాలకు మార్గదర్శకుడు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు దాసరి పాండు, కల్లూరి మల్లేశం, దయ్యాల నరసింహ, గడ్డం వెంకటేష్, ముత్యాలు పాల్గొన్నారు.



భువనగిరి...

ఆలేరుటౌన్: కమ్యూనిస్టు విప్లవ యోధుడు లెనిన్ అని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో లెనిన్ శతవర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, చిరబోయిన రాజయ్య, పద్మ సుదర్శన్, బర్మ బాబు, సదుల శ్రీకాంత్, పాకాల నరేష్, ఇ కుమార్, యాదగిరి, వెంకటేష్ శ్రీను, బీర్ మల్లయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లెనిన్ ఆచరించిన విధానాలను ప్రచారం చేపట్టడమే కమ్యూనిస్టుల లక్ష్యం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

నవతెలంగాణ-భువనగిరి

లెనిన్ ఆచరించిన విధానాలను ప్రచారం చేపట్టడమే కమ్యూనిస్టుల లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. లెనిన్ శతవర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాల యంలో లెనిన్ చిత్రపటానికి



ఆదివారం పూల మాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరా ములు మాట్లాడుతూ తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసి అసువులు బాసినాడని వర్గ రహిత సమాజం కోసం కలలుకని నిర్మాణంలో పాలుపంచుకున్న మహా మేధావి అన్నారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరిలక్ష్మయ్య చిక్కనర్సయ్య పాల్గొన్నారు.



ఆంజనేయ ఆలయాన్ని శుద్ధి చేసిన కన్నెకంటి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ నిర్వహిస్తున్న సందర్భంగా మ ండల కేంద్రం లోని ప్రసన్న ఆంజనే యస్వామి ఆలయాన్ని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, నాయ కులు ఆదివారం శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో సిందం లింగయ్య మామిళ్ళపల్లి ధీరజ్, సుర్వి హరిబాబు, కామిశెట్టి కిషన్, రాంబాబు, లవణం సాయి, గంగాపురం భూపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

నారాయణపురం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1990–91 సంవత్సరానికి చెందిన ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం చౌటుప్పల్ మండలం ఆందోల్ మైసమ్మ గుడివద్ద సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.33 ఏండ్ల తర్వాత కలుసుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పలువురు పూర్వం విద్యార్థులు వ్యాఖ్యానించారు.1990–91 సంవత్సరంలో చదువుకొని 34 ఏళ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.తిరిగి విద్యార్థులుగా ప్రవర్తించారు.పరిచయ వేదిక,సన్మాన కార్యక్రమం నిర్వహించారు.స్నేహానికి మించిన బంధం లేదన్నారు.అనంతరం పూర్వ విద్యార్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గజవల్లి భాస్కర్,జక్కిడి జంగారెడ్డి, సాదు రవి,ఉప్పల ముత్యాలు,పందులనర్సింహ, చిలువేరు అంజయ్య,నెర్లకంటి పరమేష్,సూరపల్లి రవికుమార్,పందుల యాదగిరి,లక్ష్మీ నర్సింహాచారి, నీళ్ల లింగస్వామి, రావర్తి శ్రీనివాస్, భద్రగోని శ్రీరాములు,నాతి లింగస్వామి, అయితరాజు యాదయ్య, ఎండి జావేద్, జ్యోతి, అనిత, అరుణ, జరీనాబేగం గోపమ్మ, శోభ, సత్యవతి, పద్మ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన ఐలయ్య

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తెలంగాణా రాష్ట్రా ప్రభుత్వ సలహాదారులు గా నియమించబడ్డ వేం నరేందర్ రెడ్డిని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ ఆదివారం కలిశారు. నూతనంగా ప్రభుత్వ సలహాదారునిగా ఎంపిక చేయబడిన నరేం దర్ రెడ్డిని ఐలయ్య యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని 1993-94 జిల్లా పరిషత్ పాఠశాల ఎస్-ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఆదివారం వివేరా హెూటల్లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి సంఘటనలను ఒకరితో మరొకరు పంచుకున్నారు. ఆనాడు చదువు చెప్పిన ఉపాధ్యాయులు యాదయ్య, గోవర్ధనచారి, మల్లిఖార్జున్, నర్సింహ్మాచారిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు యేళ్ల చంద్రశేఖర్, పొనుగోటి నాగేశ్వరావు, తోకల సత్తిరెడ్డి, చింతపల్లి నర్సింహ్మా తిరుపాల యాదగిరి, మన్నేం సైదులు, ఇబ్రహీం, పోశబోయిన సైదమ్మ, ఇమ్మడి జ్యోతి, మంజుల, నాగమణి, శ్రీవిద్య పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి: ఆర్డీఓ



నవతెలంగాణ-మిర్యాలగూడ

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీఓ బీ చెన్నయ్య కోరారు. ప్రత్యేక ఓటర్ జాబితా కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాకల్ వాడి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా అరులైన ఓటర్లను గుర్తించి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. సోమవారం వరకు దరఖాస్తు స్వీకరిస్తామని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, బిఎల్వోలు పాల్గొన్నారు.

అక్కా అంటే అర్ధరాత్రి కూడా పలికి పనిచేశా

- ప్రతిపక్ష నేతల కుట్రలో కౌన్సిలర్లు పావులుగా మారొద్దు
- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



నవతెలంగాణ-సూర్యాపేట

దళిత మహిళను అయినందునే ప్రతిపక్షాలు నాపై అవిశ్వాస దాడి చేస్తున్నాయని అందులో కౌన్సిలర్లు పావులు కావద్దని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళఅన్నపూర్ణ అన్నారు.అవిశ్వాసం నేపత్యంలో ఆదివారం స్థానిక తన నివాసంలో ఆమె విలేకర్లతో మాట్లాడారు.. ప్రజలకు సేవ చేయాలనే గొప్ప లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిల ఆశీస్సులతో చైర్‌పర్సన్ పదవి వచ్చిందని గుర్తు చేశారు.తనను చైర్‌పర్సన్‌గా బలపర్చిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో సూర్యాపేట సమగ్ర అభివృద్ధికి విశేష కృషి చేశానన్నారు. దళిత మహిళ అయినందునే తన మీద అక్కసుతో ప్రతిపక్షాలు అవిశ్వాస దాడి చేస్తున్నాయని ఆరోపించారు.దళిత మహిళపై అవిశ్వాసంతో దామోదర్‌రెడ్డి, సంకినేని, రమేష్ రెడ్డి చరిత్రహీనులుగా మారనున్నారని తెలిపారు. దళితురాలిని అనే కుట్రతో పదవి నుండి దింపడం న్యాయమా అని ప్రశ్నించారు. దామోదర్‌రెడ్డికి, రమేశ్‌రెడ్డికి, సంకినేని వెంకటేశ్వర్ రావుకు దళితు ఆగ్రహం తప్పదన్నారు. తగినసమయంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.చిన్న చిన్న సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడి పరిష్కరించు కుందామని సూర్యాపేట అభివృద్ధికి అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, పట్టణ అధ్యక్షులు సవరల సత్యనారాయణ, నాయకులు బంటు చొక్కయ్య, గుండగాని నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి పర్యటన

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేడు నల్లగొండ జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి నేడు ఉదయం 9:30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి 11:30 గంటలకు తిప్పర్తికి చేరుకుంటారు. అక్కడ పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనిశెట్టి దుప్పలపల్లి గ్రామంలో పిహెచ్సి భవనానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్న 12 గంటలకు కంకణాలపల్లి లో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, 12:30 గంటలకు రామలింగాలగూడెం, ఒకటి గంటకు లకు జన్న గడ్డలగూడెం గ్రామంలో కూడా నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళ్తారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఏకే ఫౌండేషన్ చైర్మెన్



నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా పెద్దవూర మండలం నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన తెల్లగొర్ల వీరయ్య యాదవ్-రాజేశ్వరి గార్ల కుమారులు గణేష్, సాత్విక్‌ల నూతన పట్టువస్త్రాలంకరణ మహెూత్సవం ఆదివారం మండల కేంద్రం లోని మల్లిఖార్జున ఫంక్షన్‌హాల్లో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఏకే ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియేజకవర్గం కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు యాదవ్, బట్టుగూడెం ఎంపిటిసి, కోట అంజి, ఇసురాజు సైదుల్ యాదవ్, కొండల్ యాదవ్, మన్నెం కోటి, రావుల రాము, శేఖర్ గౌడ్, మోకారాల అంజి,రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలంలోని అరేగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సిందే అంజయ్య ఆదివారం గుండెపోటుతో మరణించారు. ఆయన కుటుంబానికి స్థానిక శాసనసభ్యులు ఆదేశాల మేరకు వారికుటుంబానికి దహన సంస్కారాల కోసం రూ.16 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ జానయ్య, మండల కాంగ్రెస్ నాయకులు నాగంపల్లి శ్యామ్, ఆరూరి రాములు, సాపిడి రామకృష్ణ, ధర్నె శ్రీనివాస్ ,నాగులగాని శ్యామ్ సుందర్, సాపిడి శ్రీను, బేంబిరి శ్రీనివాస్, ఆరూరి శ్రీను, పవన్ నర్సింహా, శేఖర్, మల్లయ్య పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-హాలియా

టీఎస్‌యూటీఎఫ్ అనుమల మండల నూతన కమిటీని ఆదివారం హాలియాలోని పెన్షనర్ భవనంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి వడ్త్య రాజు అధ్యక్షత వహించగా, రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశంలు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. జిల్లా కార్యదర్శులు రాచమల్ల రమాదేవి, కే.విజయలక్ష్మి ఎన్నికల అధికారులుగా వ్యవహరించి నూతన కమిటీని ఎన్నుకుని ప్రమాణ స్వీకారం చేయించారు. మండలాధ్యక్షులుగా మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, ఉపాధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, మచ్చ సునీత, కోశాధికారి సలిగంటి ప్రతాప్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మద్దెల ప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ ఎన్. సురేష్ కుమార్ పిఎస్ కాశివారిగూడెం, కార్యదర్శులు గా రజియా బేగం, కందుల శ్రీదేవి, లూసి మేరి, పి. ఝాన్సి, బి గంగాధరాచారి, ఆర్ శ్రీనివాస్, వి. భాస్కర్, డి క్రిష్ణ, ఏ. రాజా, ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ. యాదయ్య, ఒట్టు కన్వీనర్ కె. మధుసూధన్, అకాడమిక్ కన్వీనర్ కె. నరేష్ కుమార్ మహిళా కన్వీనర్ దుస్సా మహేశ్వరి, క్రీడా కన్వీనర్ జీ .శ్యామలాదేవి, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఓరువాల సరిత, గౌరవ సలహాదారులు ఎం.శ్రీనయ్య, దాస వెంకన్న, కొడుమూరి వెంకట్రామిరెడ్డి, బాణాల వెంకటేశ్వరరావు, ఎస్.కె. షరీఫ్, కాంప్లెక్స్ కన్వీనర్‌గా ఆర్ ప్రశాంత్ కుమార్, ఈ లింగయ్య, దయాకర్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

ఘనంగా లెనిన్ వర్ధంతి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రపంచ గతిని మార్చిన అక్టోబర్ విప్లవ సారధి, కార్మిక, కర్షక మైత్రితో కార్మిక రాజ్యస్థాపన సాకారం చేసిన మహానీయుడు మార్క్సిస్టు మహెూపాధ్యాయుడు అమరజీవి కామ్రేడ్ విఐ లెనిన్ శత (100)వర్ధంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో పల్లా పర్వత్ రెడ్డి భవన్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, ఎండి మైనోద్దీన్, నూనె రామస్వామి, ఉప్పునుంతల వెంకటయ్య,వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, జూలూరి వెంకట్రాములు,గంగిడి రాంరెడ్డి,సర్పంచ్ కిన్నెర యాదయ్య, నీల వెంకటయ్య తోటపల్లి నాగేష్,అలమోని మల్లయ్య,కిన్నెర బారిములు, కందుకూరి శ్రీను, బొడ్డుపల్లి గేల్వయ్య, భూషరాజుమహేష్, రేణిగుంట శ్రీను, ఎండి జాకీర్ పాల్గొన్నారు.

అర్హులందర్నీ ఓటరుగా నమోదు చేయాలి


- కలెక్టర్ హనుమంత్ కె.జెండగె



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాలలో అర్హులైన ప్రతి ఒక్కర్ని ఓటరుగా నమోదు చేయాలని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే బూత్ లెవెల్ అధికారులకు సూచించారు.ఆదివారం జిల్లా కలెక్టర్ ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 180,181,182,183 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటరు నమోదు కార్యక్రమాలను పరిశీలించారు. వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ నమోదు ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, చిరునామా మారిన ఓటర్లపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే పరిష్కరించాలని, ఓటరుగా నమోదు క్రియలు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రైతుబంధు వెంటనే ఇవ్వాలి: బండ శ్రీశైలం



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

యాసంగి పంట పెట్టుబడుల కోసం రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రైతుబంధు డబ్బులు అందకపోవడంతో సన్న చిన్న కారు రైతులు యాసంగి పెట్టుబడుల కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే రైతుబంధు డబ్బులు రైతులకు జమ చేయాలని కోరారు.ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీని అమలు చేసి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు.సాగు ఖర్చులకు 50 శాతం పెంచి రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించాలన్నారు.సన్న, చిన్న కారు రైతులకు సబ్సిడీలు అందజేయాలన్నారు.ధరణి పోర్టల్ లోపాలను సవరించాలన్నారు.పాత రెవెన్యూ పద్ధతులే అమలు చేయాలన్నారు.ధరణి పోర్టర్ భూస్వాములకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఉపయోగపడిందన్నారు.రైతులకు ఏమి ఉపయోగం లేదన్నారు రైతుల భూములు ఉండాల్సిన దానికంటే తగ్గించి ఇబ్బందులకు గురిచేసారన్నారు.తగ్గించిన భూములను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

కాంగ్రెస్ బీసీలను మోసం చేసింది: జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు ప్రభుత్వ సలహాదారుల్లో బీసీలను ఒక్కరిని కూడా నియమించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బీసీలను విస్మరించి అన్యాయం చేసిందనుకుంటే గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ప్55 శాతం పైగా ఉన్న బీసీలను మోసం చేస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్క బీసీకి అవకాశం కల్పించలేదని,హైకోర్టు అడ్వకేట్ జనరల్,అసిస్టెంట్ అడ్వకేట్ జనరల్ లలో కూడా సామాజిక న్యాయం పాటించకుండా బీసీలకు మొండి చేయి చూపారని అన్నారు.ప్రభుత్వ సలహాదారులుగా బీసీలు పనికిరారా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నారు. సామాజిక న్యాయం పాటించకుండా బీసీల వాటా బీసీలకు ఇవ్వకుంటే కాంగ్రెసు పార్టీ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని తాళం వేసి ఉన్న ఇంట్లో గుర్తు తెలియని దుండగులు జొరబడి రెండు బంగారం నగదు అపహరించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక ఏఎస్సై నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. నార్కట్ పల్లి గ్రామంలోని శివాలయం పూజారి నడిగొండి భగవాన్ శర్మ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం యాత్రకు వెళ్లారు. అదే రోజు సాయంత్రం భగవాన్ శర్మ ఇంటి పని మనిషి బాలమ్మ పూజారి ఇంటికి వచ్చి ఇంటికి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బీరువా తెరిచి ఉండి, సామాన్లన్నీ చిందరవందరగా పడేసి ఉన్నాయి. ఇట్టి విషయం పని మనిషి బాలమ్మ ఫోన్ ద్వారా పూజారికి తెలపగా వారు అదే రోజు రాత్రి ఇంటికి వచ్చి చూడగా 2 తులాల బంగారం కొంత నగదును గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలగొట్టి ఎత్తికెళ్ళినట్టు గుర్తించారు. ఆదివారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్ని చేరుకొని "క్లూస్ టీం" దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సిరెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో పాటూ దేశభక్తిని అలవర్చుకోవాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవర్చుకోవాలని, ఆర్మీ అధికారి నాయక్, సుబేదార్ సందీప్ జాదవ్ అన్నారు.ఆలేరు పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట , దేవరుప్పల ఉన్నత పాఠశాలల కాడెట్లకు పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్ష లను నిర్వహించారు. ఈసందర్భంగ మాట్లాడుతూ క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్‌సీసీ ఉపయోగపడుతుందన్నారు. రెండు సంవత్సరాల శిక్షణ అనంతరం నిర్వహిస్తున్న ఈ పరీక్షకు సంబంధించి కాడెట్లను, వారి వివరాలను పరీక్షించిన అనంతరం విద్యార్థులకు శారీరక, రాతపరీక్షలో పరీక్షలు నిర్వహించారు. ఈ సైనిక విభాగానికి సంబంధించిడ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ తదితర అంశాలలో రాత పరీక్ష నిర్వహించారు. శారీరక విభాగంలో 93 మంది విద్యార్థులకు వారి వారి వ్యక్తిగత సామర్థ్యాన్ని పరీక్షించారు. 45 మంది బాలికలు 48 మంది బాలురు ఈ పరీక్షలలో పాల్గొన్నారు. ఈ పరీక్షలు స్థానిక ఎన్‌సీసీ అధికారులు దూడల వెంకటేష్, బాలారెడ్డి, కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియన్, వరంగల్ అధికారులు హవల్దార్ విజయ్ బర్దార్, సీనియర్ కాడెట్లు భాను, శ్రీజశ్విని, శివకృష్ణ, గౌతమ్, అఖిల, వినీల్, బాలసాహిత్, ఝాన్సీబాయి పాల్గొన్నారు.

సంఘటితంతోనే సమస్యలు పరిష్కారం: మాజీ మంత్రి దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

సంఘటితంతోనే సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక గవ్వ మహేందర్‌రెడ్డి తోటలో జరిగిన రెడ్డి సంక్షేమసంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారంతో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. సంఘానికి ఐకమత్యమే బలమన్నారు.సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్ రెడ్డి,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి ఇరువురు కలిసి రెడ్డి విద్యార్థుల విద్యానిధికి చెరొక లక్ష రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల వేణారెడ్డి,గవ్వ మహేందర్ రెడ్డి,ఏనుగు మధుసూదన్ రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గోదల రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి చినుముల సునీల్‌రెడ్డి, కోశాధికారి చినుముల శ్రీనివాస్‌రెడ్డి, కొండపల్లి వెంకటరెడ్డి, పులిచింతల జనార్దన్‌రెడ్డి, భూమిరెడ్డి, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంచాల సరోజకు మంత్రి నివాళులు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంప నాగేందర్ ప్రముఖ వ్యాపారి మంచాల రవీందర్ మాతృమూర్తి మంచాల సరోజ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆర్ అండ్‌బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం భువనగిరికి చేరుకొని సరోజ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.నాగేందర్‌ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ,శాసనసభ్యులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చండూరు

నల్లగొండ జిల్లా ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2024 క్యాలెండర్ ను చండూరు సీఐ వెంకటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చండూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఫోటోగ్రాఫర్స్ ఉప్పరబోయిన భగవంతం, కొత్త గంగాధర్ గౌడ్ బొడ్డు సతీష్ గౌడ్ ఇడికోజు వెంకటాచారి, మొగుదాల వెంకటేష్ గౌడ్, వర్కాల కిరణ్, తుమ్మల ఆంజనేయులు, పిట్టల రాంబాబు, తిరుమణి శ్రీశైలం, మాధగోని రమేష్, ఆదేపు శంకర్ ఎరుకల వంశీ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎస్ఆర్ విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ పట్టణంలోని ఎస్ఆర్ కళాశాల విద్యార్థి జాతీయ స్థాయి అండర్-19 కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 23 నుంచి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని మండిలో నిర్వహించే జాతీయ అండర్ 19 కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ఎస్ఆర్ జూనియర్ కాలేజ్ నల్గొండ జిల్లా నుండి సంపత్ ఎంపికయ్యారు. జాతీయ అండర్-19 కబడ్డీ పోటీల్లో సెలెక్ట్ అయిన సంపత్ ని ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, సీఈఓ సురేందర్‌రెడ్డి, నల్లగొండ జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ జోనల్ సతీష్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు రాజశేఖర్‌రెడ్డి, కమలాకర్, అరుణ్‌కుమార్, ఏఓ సరితారెడ్డి, కరుణాకర్ , పరమేష్, పీఈటీ లింగస్వామి, తో పాటు ఇతర అధ్యాపకులు అభినందించారు.

మోష మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన వంటేపాక మోష అనారోగ్యంతో మృతి చెందారు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

దైదరవీందర్ పరామర్శ..

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, వార్డు కౌన్సిలర్ దైద స్వప్న వేరువేరుగా మోష మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు



నవతెలంగాణ-చండూర్

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని చండూరు ఎస్సై ఉప్పు సురేష్ హెచ్చరించారు . ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ బెల్ట్ షాపులు నిర్వహించడం వలన మహిళలపై, బాలికలపై అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలు జరగడానికిప్రధాన కారణం అవుతాయని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లోమద్యం సేవించరాదని, ప్రజలందరూ శాంతి భద్రతలకు సహకరించాలని అన్నారు. రోడ్లపై మితి మీరిన వేగంతో వాహనాలు నడుపుతూ, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తే, ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కఠిన చర్యలు, చాలన్లు వేస్తామన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ చలాన్ల గడువు ఈనెల 31 వరకు గడువు పొడిగించారని, పెండింగ్ చలాన్లు క్లియర్ చేసుకోవాలన్నారు. వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతపల్లి

మృత్యుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్, చెవిటి మహేష్, అందజేశారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురంపల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్, దార్ల అరవింద్ కుటుంబానికి ఒక కుటుంబానికి ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కుటుంబానికి అవసరమైనటువంటి భవిష్యత్తులో పార్టీ తోడుగా ఉంటుందని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు.మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని బాల్నాయక్ తెలిపారు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మిర్యాలగూడ

టీఎస్‌యూటీఎఫ్ మిర్యాలగూడ పట్టణ నూతన కమిటీని రాష్ట్ర కార్యదర్శి నాగమణి జిల్లా అధ్యక్షులు వై.సైదులు, రాష్ట్రసోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి సమక్షంలో ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు.పట్టణాధ్యక్షుడుగా అధ్యక్షులుగా గుండా వేదశ్రీ,ప్రధాన కార్యదర్శిగా కట్ల మధుసూదన్,ఉపాధ్యక్షులుగా ఎండి సాజిద్‌అలీ, ఉప్పల పద్మ, కోశాధికారిగా ఎస్.గిరి కార్యదర్శులుగా సాలమాన్ వరలక్ష్మి, మహిళా కన్వీనర్‌గా పేరంసైదమ్మ,ఆడిట్‌కమిటీ సభ్యులుగా కర్నాటి శ్రీనివాసరావు, జిల్లా ప్రతినిధులుగా ఉమాశంకర్, లక్ష్మానాయక్‌లను ఎన్నుకున్నారు.

జాతీయ యోగా పోటీల్లో సూర్యాపేటకు గోల్డ్ మెడల్స్



నవతెలంగాణ-సూర్యాపేట

జాతీయ యోగాపోటీల్లో సూర్యాపేట ఉన్నతయోగా శిక్షణ కేంద్రంలో యోగా నేర్చుకుంటున్న ఇద్దరికీ గోల్డ్ మెడల్స్ రావడం జరిగిందని తెలంగాణ యోగ ప్రచార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు యోగా గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు.ఆదివారం స్థానిక ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో గోల్డ్ మెడల్స్ అందుకున్న జయలక్ష్మి రంగారావులను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధన మనిషికి ఎంతో అవసరమని ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతతకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో పట్టణ ప్రజలు ఎంతో మంది యోగా నేర్చుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని తెలిపారు. అవకాశం వచ్చినప్పుడు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి పోటీలో పాల్గొంటూ గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్స్ ఎన్నో సాధించుకుంటూ జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతు నిరంకార సంస్థ నిర్వాహకులు కడారి సరళ, తెలంగాణ యోగాప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శులు రాగి భాస్కరాచారి, సుదర్శన్ రెడ్డి, జిల్లా కన్వీనర్ ముప్పారపు నాగేశ్వరరావు,లింగయ్య, బాణాల శ్రీనివాస్, వేల్పుల సుధాకర్, గోరంట్ల శ్రీనివాస్, సైదులు, మమత, భారతి,రేణుక శ్రీదేవి, స్వాతి,కిరణ్మయి, నర్మద, కృష్ణారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | జనవరి 22. 2024 | www.navatelangana.com

విఘ్నేశ్వర ప్లైవుడ్ సెంటర్‌లో షార్ట్ సర్క్యూట్

నవతెలంగాణ-నల్గొండటౌన్

జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న విఘ్నేశ్వర ప్లై వుడ్ సెంటర్లో ఆదివారం షార్ట్ సర్క్యూట్ చోటుచేసుకుంది. ఆదివారం సెలవు కావడంతో షాపును మధ్యాహ్నం వరకూ తెరిచి మూసి వేశారు. సాయంత్రం సమయంలో షాపులో మంటలు చెలరేగడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహకులకు సమాచారం అందించడంతో అక్కడికి వచ్చి చూసే సరికి షాపులో ఉన్న సామాగ్రి సింహభాగం కాలిపోయింది. వెంటనే ఫైర్ స్టేషన్కు సమాచారం అందించడంతో అక్కడి చేరుకునన్న ఫైర్ సిబ్బంది ఫైరింజన్ ద్వారా మంటలను అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్తోనే షాపులో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. షార్ట్ సర్క్యూట్తో షాపులోని సామాగ్రి కాలిపోవడంతో రూ.25 లక్షల నష్టం జరిగినట్లు షాపు యజమాని పోలోజు రామకృష్ణ పేర్కొన్నారు.



తమ్మినేనిని పరామర్శించిన జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములతో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం కుదుటపడి కోలుకుంటున్నారని చెప్పారు. త్వరలోనే ప్రజల వద్దకు వస్తారని తెలిపారు.



తన హయాంలోనే సీసీరోడ్లు, ఇళ్లు, లిఫ్ట్ ఇరిగేషన్లు ఏర్పాటు

- భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

తన హయాంలోనే సీసీరోడ్లు, ఇళ్లు, లిఫ్ట ఇరిగేషన్లు, ఆర్అండ్ఆర్ సెంటర్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.మండల పరిధిలోని రెబల్లె, యర్రకుంట తండ, పులిచింతల ప్రాజెక్టు కాలనీ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల్లో సీసీరోడ్లు, ఇండ్లు, లిఫ్ట్ ఇరిగేషన్, ఆర్అండ్ఆర్ సెంటర్లు మొదలగు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయంటే అది కాంగ్రెస్ తరపున తన హయాంలో జరిగాయన్నారు.గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.ఈ ప్రాంతంలో మూడు వేల కోట్ల రూపాయలతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు.కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేస్తామన్నారు. అనంతరం లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్‌యాదవ్, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ జగదీష్‌కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అధికారంలో రావడంలో ఉద్యమకారుల పాత్ర కీలకం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞత సభ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి ఉద్యమకారుల పాత్ర కీలకమని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ మళ్లీ ఉద్యమకాలను గుర్తించడంలోనూ సీఎం రేవంత్‌రెడ్డి గుర్తించడం జరిగిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆదివారం శివ గణేష్ ఫంక్షన్‌హాల్ లో సీఎంకు కృతజ్ఞత సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిస్టఫర్. అధ్యక్షతన జరిగిన సమావేశంలో. రాష్ట్ర ఉద్యమకార్ల ఫోరం అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ జ్యోతి రెడ్డి గుండేటి ఐలయ్య పబ్బు ఉపేందర్ బోస్ ఎంపీపీ నూతి రమేష్,జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి. సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్. ఎంపీటీసీ కుందారపు యశోదమ్మ కొమురయ్య మండల అధ్యక్ష కార్యదర్శులు మారగోని శ్రీనివాస్‌గౌడ్, బొడిగె సుదర్శన్, చిలుకూరి సత్తిరెడ్డి,గంధ మల్లమ్మ కొండూరు నీలమ్మ, జోగు అంజయ్య, కదిరి స్వామి, మల్లం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గిరిజన గురుకుల పాఠశాల సమస్యలు తీర్చాలి

- యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిందర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

గిరిజన గురుకుల పాఠశాల సమస్యలు తీర్చాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరిందర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గిరిజన గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలన్నీ తీర్చాలని పాఠశాలలో కేర్ టేకర్ల టీచర్లను నియమించాలన్నారు.వార్డెన్ పోస్టులను నియమించి పారిటీ షేక్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల మీద ఉన్నటువంటి పని ఒత్తిడిని తగ్గించి గురుకులాలకు ఒకే డైరెక్టర్ ను పెట్టాలని ప్రిన్సిపాల్ పోస్టులు అన్నింటిని ప్రమోషన్ల ద్వారా నియమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి, కార్యదర్శి గేర్ నర్సింహా మరియు జిల్లా గిరిజన గురుకుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ ఉమ్మడి జిల్లా గిరిజన గురుకుల పాఠశాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రవికిరణ్, ఉపాధ్యక్షులుగా రాజకుమార్, శ్రీదేవి, కోశాధికారిగా అమరావతి, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి పట్టణంలోని ఆర్కే హాస్పిటల్, చావా ఫౌండేషన్, స్థానిక సర్పంచ్ సాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 104వ ఉచిత వైద్య శిబిరాన్ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం నందు ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం చాలా అవసరమన్నారు.ఏదైనా సరే ముగ్గుగా ఉన్నప్పుడే తుంచి వేయాలి అన్నట్లు వ్యాధి పూర్తిగా మొదట ముందే నిర్ధారణ చేసుకొని దానికి అవసరమాకు చికిత్స చేయించుకోవడం వలన ప్రజలకు సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందని తెలిపారు.వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని సమాజం కోసం ఎంతో సేవ చేస్తున్న డాక్టర్ రాజకుమార్‌ను, సతీమణి డాక్టర్ ఫౌండేషన్, తేష్‌ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి, వలిగొండ ఎంపీఎ నూతి రమేష్, ఎంపీటీసీ మోటే నర్సింహ, ఉపసర్పంచ్ కోసంగి స్వామి పాల్గొన్నారు.



'ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం'

నవతెలంగాణ-చింతపల్లి

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ దేయమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నేనావత్ బాలునాయక్ పాల్గొని మాట్లాడారు. ఆదివారం చింతపల్లి మండలంలోని తక్కల్లపల్లి గ్రామంలో అంగడివాడి భవనం మరియు సిసి రోడ్లు ప్రారంభించారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించారు. అనంతరం రాయినిగూడెంలోని నూతన గ్రామపంచాయతీ ప్రారంభించారు, దేనియ తండాలోని నూతన గ్రామపంచాయతీని ప్రారంభించారు. తీడెడు గ్రామపంచాయతీలోని ఆరోగ్య ఉప కేంద్రాలను భవనం ప్రారంభించారు, అనంతరం సిసి రోడ్డు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, కురుమేడు గ్రామ సర్పంచ్ రాచకొండ రుద్రమదేవి సరేంద్ర ప్రసాద్, గొల్లపల్లి సర్పంచ్ దార్ల విశ్వనాథం, ఉప సర్పంచ్ నక్క ప్రేమలత పరమేష్,వైస్ ఎంపీపీ యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మాజీ జెడ్పిటిసి హరి నాయక్, దొంతం సంజీవరెడ్డి,గడ్డం పురుషోత్తం రెడ్డి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కురుమేటి అభిలాష్, యూత్ నాయకులు. చిక్కొండ సాయిరాం, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, కురుమేడు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు బుర్రి యాదయ్య గౌడ్, ముద్దం శేఖర్ గౌడ్,నాదిరి కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుర్మేటి అభిలాష్ సర్పంచ్ కాయతీ జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, తక్కలపల్లి సర్పంచ్ ముద్దంసత్తెమ్మ గౌడ్,ముద్దం రవి గౌడ్, ఎంపీటీసీ శ్రీశైలం యాచారం కాటంరాజు గౌడ్, మాజీ సర్పంచ్ గౌను గీత జంగయ్య గౌడ్ , కురుమేటి బజారు, కుర్మేటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-రామన్నపేట

కేంద్ర ప్రభుత్వ కార్మిక, మతోన్మాద విధానాలను తిప్పి కొట్టాలని, వచ్చేనెల ఫిబ్రవరి16న నిర్వహించే అఖిల భారత నిరసన కార్యక్రమాలను, పారిశ్రామిక కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీ అధిపతులకు కేంద్ర ప్రభుత్వం కట్టబెట్టారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి, పెట్టుబడిదారులకు ఉపయోగపడే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని ఆయన ఆరోపించారు. దేశ రైతాంగానికి నష్టం చేసే నూతన వ్యవసాయ బిల్లులను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేశారని కానీ దేశ రైతాంగం అన్ని వర్గాలను కలుపుకొని పోరాడి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉన్నదనీ ఆయన అన్నారు. నిత్యం దేశభక్తి గురించి మాట్లాడుతూ దేశ సంపదలను అమ్ముతూ ప్రజల మధ్య వైశమ్యాలు పెంచుతూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ అధికారాన్ని చెలాయిస్తున్నారని, ప్రతి పౌరుడు ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈనెల 22న జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి 16న అన్ని మండల, జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, సభలు నిర్వహించడం జరుగుతుందని, పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు సమ్మె చేయడం జరుగుతుందనీ ఆయన తెలిపారు. ఈ బీజేపీ చేస్తున్న మత రాజకీయాలను తిప్పికొట్టడంలో భాగంగా దేశంలోని కార్మిక వర్గం, రైతాంగం, ప్రజలందరినీ చైతన్యం చేయడం కోసం దేశంలోని అన్ని జాతీయ కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఐక్యవేదిక, సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభలు, దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక బంద్‌కు పిలుపునిచ్చామన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాలమారయ్య, హమాలీ సంఘం మండల అధ్యక్షులు దండిగ అంజయ, బజార్ హమాలీ సంఘం అధ్యక్షులు అంజయ్య, నాయకులు లక్ష్మణ్, సైదులు, ఎల్లయ్య, అలివేలు వజ్రమ్మ, కె.భిక్షం, తదితరులు పాల్గొన్నారు.





సాగునీటి పై సమీక్ష చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గం లోని నీటిపారుదల కాలువలు,ప్రాజెక్టులపై ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మునుగోడు నియోజకవర్గంలోని మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న ధర్మారెడ్డి కాలువ,బునాది గాని కాలువ,పిలాయిపల్లి కాలువల సమస్యలు వాటి పరిష్కార మార్గాలపైన సుదీర్ఘంగా చర్చించారు.నల్గొండ జిల్లా పరిధిలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు లైన శివన్న గూడెం(చర్లగూడెం),కిష్టరాంపల్లి(లక్ష్మణపురం) ప్రాజెక్టుల పనులు ఎలా ఉన్నాయనీ ఈ రెండు ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన భూనిర్వాశితులకు సరైన పరిహారం అందిందా ఇంకా ఏమైనా పెండింగ్ ఉందా ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించిన విషయాలపై సమగ్రంగా అధికారులతో చర్చించారు.సమస్యల పరిష్కారానికి భూనిర్వాసితుల సమస్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లా లకు చెందిన నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

డీఐఈఓ, లెక్చరర్లపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

దేవరకొండలో ఉన్న జూనియర్ కళాశాల అధ్యాపకులు పేద విద్యార్థులు కు విద్యా బోధనలు సక్రమంగా చెప్పకుండా గ్రూపులుగా ఏర్పడి ఓపెన్ ఇంటర్ పరీక్షలలో విద్యార్థులకు పాస్ చేపిస్తామని చెప్పి విద్యార్థుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి పంచుకున్న సంఘటనలో ఒకరిపై ఒకరు దుర్భాషలాడుకొని పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టుకొన్న సంఘటనపై జిల్లా డిఐఈఓ అధికారి నెలలు గడుస్తున్న అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావతి లక్ష్మణ్ నాయక్, బుడగ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదులలో సక్రమంగా పాఠాలు చెప్పకుండా అక్రమంగా పేద విద్యార్థుల నుంచి పరీక్షల పేరుతో డబ్బులు వసూలు చేసేటటువంటి అధ్యాపకుల పైన ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని అదే విధంగా ఇంటర్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని హెచ్చరించారు. వీరి వెంట మండల నాయకులు చరణ్, లక్ష్మణ్, మధు, గోపి, ఆంజనేయులు, సతీష్, మహేష్ తదితరులు ఉన్నారు.



బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. దేవేందర్ బెల్టు షాపుల నిర్వాహకులతో ఆదివారం హెచ్చరికలు జారీ చేశారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చౌటుప్పల్ డివిజన్ ఏసీపీ ఉత్తర్వుల ప్రకారం ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్వాహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు.గతంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ అయి మళ్లీ బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.చౌటుప్పల్ మండల పరిధిలో వివిధ గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే 100కు ఫోన్ కాల్ చేసి సమాచారం చెప్పాలని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు అండగా ఉంట

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇలాంటి ఇబ్బందులు వచ్చిన వారికి అండగా ఉంటానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం ఆయన నివాసం నందు ఉపాధ్యాయ సంఘం అయినటువంటి పి ఆర్ టి యు తెలంగాణ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 317 వలన ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపల్లి వీలైనంత త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ గారు, జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి బి భాస్కర్ గౌడ్, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటయ్య, గోపియా నాయక్, సిహెచ్ యాదయ్య, ఎం చంద్రశేఖర్, పంతులాల్ కొండమల్లేపల్లి దేవరకొండ అధ్యక్షులు పి చంద్రశేఖర్, పి శేఖర్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీఐయాక్ట్‌ను పాఠ్యాంశం లో చేర్చాలి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

అవినీతి రహిత సమాజం కోసం, పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచార హక్కు చట్టం-2005ను పాఠ్యాంశం లో చేర్చి, విద్యార్థులకు భోదించాలని సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం -2005 పై జరిగిన రెండు రోజుల శిక్షణా తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 4,8,10 వ తరగతుల్లో సమాచార హక్కు చట్టం-2005 పాఠ్యాంశం గా ఉండేదని, గత ప్రభుత్వం అట్టి పాఠ్యాంశాలను తొలగించి, రాష్ట్ర కమిషనర్లను పూర్తిస్థాయిలో నియమించక చట్టాన్ని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం ను పాఠ్యాంశం లో చేర్చాలని, జోనల్ వారీగా సమాచార కమిషనర్ల ను నియమించాలని ఆయన కోరారు. విద్యార్థి దశ నుండే చట్టంపై అవగాహన ఉంటే, భవిష్యత్తులో అవినీతి రహిత, ఉత్తమ సమాజం ఏర్పాటు జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆర్టీఐ ఆక్టివిస్ట్ కావడంతో సమాచార హక్కు చట్టం క్షేత్ర స్థాయిలో ప్రచారం జరుగుతోందని , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. జనవరి 19,20 తేదీలలో ప్రభుత్వ అధికారులకు, సివిల్ సొసైటీ ఆర్గనైజర్‌లకు తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సమాచార హక్కు చట్టం -2005 పై శిక్షణా తరగతులను నిర్వహించి, చట్టం పై మరింత విజ్ఞానాన్ని అందించి, సర్టిఫికెట్లు అందజేసిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ ఏ ఎస్ రామచంద్ర, సీనియర్ ఫ్యాకల్టీలు శ్రీనివాస్ మాధవ్, కే.సౌమ్యారాణిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

